Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 12 AMARAVATI, FRIDAY, 7th SEPTEMBER, 2018.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th September 2018.

## L. A. BILL No. 12 of 2018

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS ACT, 1988.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth year of the Republic of India as follows:-

1. [I] This Act may be called the Andhra Pradesh Shops and Establishments (Amendment) Act, 2018. Short title and commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint,

2. In the Andhra Pradesh Shops and Establishment Act, 1988 (hereinafter referred to as the Principal Act), in section 9,- Amendment of section 9 Act No. 20 of 1988.,

(i) for sub-section (2), the following shall be substituted, namely,-

"(2) Any employee may be required or allowed to work in a shop for any period in excess of the limit fixed under sub-section (1), on payment of overtime wages, subject to the following limitations:

(i) The total number of hours of work, including overtime, in any day shall not exceed twelve;

(ii) The spreadover inclusive of intervals of rest, shall not exceed thirteen hours in any one day;

(iii) The total number of hours of work in any week, including overtime, shall not exceed sixty two;

(iv) No employee shall be allowed to work overtime, for more than seven days at a stretch;

(v) The total number of hours of overtime work in any month shall not exceed fifty.

Explanation: for the purpose of this sub-section 'Month' means Calendar month".

(ii) Sub-section (3) shall be omitted.

Amendment of section 16.

3. In section 16 of the Principal Act:-

(i) for sub-section (2), the following shall be substituted, namely :-

"(2) Any employee may be required or allowed to work in an establishment for any period in excess of the limit fixed under sub-section [1], on payment of overtime wages, subject to the following limitations:

(i) The total number of hours of work (including overtime), in any day shall not exceed twelve;

(ii) The spread over, inclusive of intervals of rest, shall not exceed thirteen hours in any one day;

(iii) The total number of hours of work in any week, including overtime, shall not exceed sixty two;

(iv) No employee shall be allowed to work overtime, for more than seven days at a stretch and the total number of hours of overtime work in any month shall not exceed fifty hours.

Explanation: For the purpose of this sub section 'Month' means Calendar month"

(ii) Sub-section (3) shall be omitted.

4. For section 23 of the Principal Act, the following shall be substituted , namely,- Amendment of section 23.

"**23.** No woman employee shall be required or allowed to work in any establishment before 6-00 a.m. and after 8-30 p.m.

Provided that the women employees may be required or allowed to work berween 8.30 p.m. and 6.00 a.m. in any establishment in which adequate safety security measures and other safefguards as may be prescribed by the State Government are provided. The safety and security measures shall include provision of shelter, rest rooms , lunch rooms, night creches and ladies, toilets, adequate protection of their privacy, dignity, honour and safety, protection from sexual harassment, employment of at least five (5) women employees together and their transportation between factory premises and the doorstep of their residence.

Provided further that the above relaxation shall not be allowed to a woman employee during a period of sixteen (16) weeks before and after her childbirth, of which at least eight (8) weeks shall be before the expected chidbirth, and for such additional period, if any, as specified in the medical certificate stating that it is necessary for the health of the woman employee or her child".

## STATEMENT OF OBJECTS AND REASONS

There is a need for amendment of the Andhra Pradesh Shops and Establishments Act, 1988 to sections 9 (in respect of Shops) and 16 (in respect of Establishments) to rationalize and increase the limitations on working hours beyond normal working hours on payment of overtime wages. The following limitations are proposed in respect of both shops and establishments uniformly.

"Any employee may be required or allowed to work in any shop or an establishment for any period in excess of the eight hours in any day and forty eight hours in any week on payment of overtime wages, subject to the following limitations:

(i) The total number of hours of work, including overtime in any day shall not exceed twelve:

(ii) The spreadover, inclusive of intervals of rest, shall not exceed thirteen hours in any one day;

(iii) The total number of hours of work in any week, including overtime, shall not exceed sixty two;

(iv) No worker shall be allowed to work overtime, for more than seven (7) days at a stretch;

(v) The total number of hours of overtime work in any month shall not exceed fifty.

Explanation: 'Month' means Calendar month.

In Writ Petition No21610 of 1999. dated 02.11.2001 the High Court of Andhra Pradesh had struck down section 66 (1) (b) of the Factories Act, 1948 that restricts women from working at a factory between 7 p.m. and 6 a.m. Similar provisions are there in section 23 of the Andhra Pradesh Shops and Establishments Act, 1988 also and there are requests from the Industry especially 1.T. Units to permit women working in night shifts. Hence, it is proposed to amend section 23 of the Andhra Pradesh Shops and Establishments Act, 1988 to provide for relaxation subject to certain safety and security measures as follows:

That, the women employees may be required or allowed to work between 8.30 p.m. and 6.00 a.m. in any establishment in which

by the State Government are provided. The safety and security measures shall include provision of shelter, rest rooms, lunch rooms, night creches and ladies' toilets, adequate protection of their dignity, honour and safety, protection from sexual harassment, employment of at least five(5) women employees together and their transportation between factory premises and the doorstep of their residence.

Further that the above relaxation shall not be allowed to a woman worker during a period of sixteen (16) weeks before and after her childbirth, of which at least eight (8) weeks shall be before the expected childbirth, and for such additional period, if any, as specified in the medical certificate stating that it is necessary for the health of the woman worker or her child."

This bill seeks to achieve the aforesaid objectives.

**PITHANI SATYANARAYANA,**
MINISTER FOR LABOUR EMPLOYMENT
TRAINING AND FACTORIES

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 2018, after it is passed by the Legialarure of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**PITHANI SATYANARAYANA,**
MINISTER FOR LABOUR EMPLOYMENT
TRAINING AND FACTORIES.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, సెప్టెంబరు 7వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018లోని 12వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 (1988లో 20వ చట్టము)ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతముచేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

9వ పరిచ్ఛేదమునకు సవరణ. 1988లోని 20వ చట్టము.

2. (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 లోని 9వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2)నకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) ఈ క్రింది పరిమితులకు లోబడి, ఓవరు టైము భత్యముల చెల్లింపుపై, ఉపపరిచ్ఛేదము (1) క్రింద నిర్ణయించిన పరిమితికి మించిన ఏదేని కాలావధికి ఎవరేని ఉద్యోగిని దుకాణములో పనిచేయమని కోరవచ్చును లేదా అనుమతించ వచ్చును.

(i) ఏదేని దినములో ఓవరు టైముతో సహా మొత్తము పనిగంటల సంఖ్య పన్నెండుకు మించరాదు;

(ii) విరామములతో సహా ఏదేని ఒక దినములో పదమూడు గంటలకు మించరాదు;

(iii) ఓవరు టైముతో సహా ఏదేని వారములో మొత్తము పనిగంటల సంఖ్య అరవై రెండుకు మించరాదు;

(iv) ఒకే దఫాగా ఏడు దినములకు మించి ఓవర్‌టైము పనిచేయుటకు ఏ ఉద్యోగిని అనుమతించరాదు.

(v) ఏదేని మాసములో మొత్తము ఓవరు టైము పనిగంటల సంఖ్య యాభైకి మించరాదు.

**విశదీకరణ :** ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము 'మాసము' అనగా కేలండరు మాసము అని అర్థము".

(ii) ఉపపరిచ్ఛేదము (3)ను వదిలివేయవలెను.

16వ పరిచ్ఛేదమునకు సవరణ. 1988లోని 20వ చట్టము.

3. ప్రధాన చట్టము యొక్క 16వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) ఈ క్రింది పరిమితులకు లోబడి, ఓవరు టైము భత్యముల చెల్లింపుపై, ఉపపరిచ్ఛేదము (1) క్రింద నిర్ణయించిన పరిమితికి మించిన ఏదేని కాలావధికి ఎవరేని ఉద్యోగిని సంస్థలో పనిచేయవలసినదని కోరవచ్చును లేదా అనుమతించ వచ్చును.

(i) ఏదేని దినములో (ఓవరు టైముతోసహా) మొత్తము పనిగంటల సంఖ్య పన్నెండుకు మించరాదు;

(ii) విరామములతోసహా, ఏదేని ఒక దినములో పదమూడు గంటలకు మించరాదు;

(iii) ఓవరు టైముతో సహా ఏదేని వారములో మొత్తము పనిగంటల సంఖ్య అరవై రెండుకు మించరాదు;

(iv) ఒకే దఫాగా ఏడు దినములకు మించి మరియు ఏదేని మాసములో మొత్తము ఓవరు టైము పనిగంటల సంఖ్య యాభైకి మించి పనిచేయుటకు ఏ ఉద్యోగిని అనుమతించరాదు.

విశదీకరణ : ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తము 'మాసము' అనగా కేలండరు మాసము అని అర్థము."

(ii) ఉపపరిచ్ఛేదము (3)ను వదిలివేయవలెను.

23వ పరిచ్ఛేదమునకు సవరణ. 1988లోని 20వ చట్టము.

4. ప్రధాన చట్టము యొక్క 23వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"23. ఏదేని సంస్థలో ఉదయం 6 గంటలకు ముందుగా గానీ మరియు రాత్రి 8.30 గంటలకు తరువాత గాని ఎవరేని మహిళా ఉద్యోగిని పనిచేయాలని కోరరాదు లేదా పనిచేయడానికి అనుమతించరాదు:

అయితే, రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి తగినంత రక్షణ, భద్రత చర్యలు మరియు ఇతర రక్షణలు సమకూర్చబడిన ఏదేని సంస్థలో రాత్రి 8.30 గంటలు మరియు ఉదయం 6 గంటల మధ్య పనిచేయుటకు మహిళా ఉద్యోగులను అనుమతించవచ్చును లేదా కోరవచ్చును. రక్షణ, భద్రత చర్యలలో, వసతి, విశ్రాంతి గదులు, భోజన గదులు, నైట్ క్రెచెస్, మహిళలకు మరుగుదొడ్లు మరియు వారి యొక్క గోప్యతకు, హోదాకు, గౌరవమునకు తగినంత రక్షణ, లైంగిక వేధింపుల నుండి రక్షణ, కనీసం ఐదు (5) మంది మహిళా ఉద్యోగులకు కలిపి జతగా ఉపాధి కల్పన, ఫ్యాక్టరీ ఆవరణ మరియు వారు నివసించే వసతికి మధ్య రవాణా సదుపాయములు చేరి ఉండును:

అంతేకాక, ఆమె ప్రసవించడానికి మరియు ఆ తరువాత పదహారు (16) వారముల కాలావధిలో మహిళా ఉద్యోగికి పైన పేర్కొనబడిన వెసులుబాటు అనుమతించబడదు. ఇందులో ప్రసవ సమయానికి ముందు కనీసము ఎనిమిది (8) వారముల కాలావధి చేరి ఉంటుంది. మరియు మహిళా ఉద్యోగి లేదా ఆమె బిడ్డ ఆరోగ్యపరంగా అవసరమని వైద్య ధృవపత్రములో నిర్దిష్టపరచబడిన ఏదేని అదనపు కాలావధి ఉన్నచో అదియు చేరి ఉండును".

## ఉద్దేశాలు - కారణాలు

ఓవరు టైము భత్యములు చెల్లింపుపై మామూలు పని గంటలకు మించి, పని గంటల పరిమితులను క్రమబద్ధీకరించుటకు మరియు పెంచుటకుగాను ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 యొక్క (దుకాణముల విషయములో) 9వ పరిచ్ఛేదము మరియు (సంస్థల విషయంలో) 16వ పరిచ్ఛేదములను సవరించవలసిన అవసరము ఉన్నది. దుకాణములు మరియు సంస్థలకు ఒకే మాదిరిగా ఉండేటట్లు ఈ క్రింది పరిమితులు ప్రతిపాదించబడినాయి.

"ఈ క్రింది పరిమితులకు లోబడి, ఓవరు టైము భత్యములు చెల్లింపుపై వారంలోని ఏదేని దినములో ఎనిమిది గంటలకు మరియు ఏదేని వారములో నలభై ఎనిమిది గంటలకు మించి ఏదేని దుకాణము లేదా సంస్థలో పనిచేయువలసిందని ఎవరేని ఉద్యోగిని కోరవచ్చును లేదా అనుమతించవచ్చును.

(i) ఏదేని దినములో ఓవరు టైముతో సహా మొత్తము పనిగంటల సంఖ్య పన్నెండుకు మించరాదు;

(ii) విరామ అంతరాయములతో సహా ఏదేని ఒక దినములో మొత్తము పనిగంటల సంఖ్య పదమూడుకు మించరాదు;

(iii) ఓవరు టైముతో సహా ఏదేని వారములో మొత్తము పనిగంటల సంఖ్య అరవై రెండుకు మించరాదు;

(iv) ఒకే దఫాగా ఏడు (7) దినములకు మించి ఓవరుటైము పని చేయుటకు ఏ పనివానిని గాని అనుమతించరాదు;

(v) ఏదేని మాసములో మొత్తము ఓవరు టైము పనిగంటల సంఖ్య యాభైకి మించరాదు.

విశదీకరణ : 'మాసము' అనగా కేలండరు మాసము అని అర్థము.

మహిళలు రాత్రి 7 గంటలు మరియు ఉదయం 6 గంటల మధ్య ఫ్యాక్టరీలో పనిచేయుట నుండి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము 2-11-2001వ తేదీ గల 1999లోని నెం.21610 గల రిట్ పిటీషనులో, ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 66(1)(బి) పరిచ్ఛేదమును కొట్టివేసింది. అవే మాదిరి నిబంధనలు ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 యొక్క 23వ పరిచ్ఛేదములో కూడా ఉన్నాయి. పరిశ్రమలు ముఖ్యంగా ఐ.టి. యూనిట్లు, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళలకు అనుమతి నీయవలసిందని అభ్యర్థనలు వచ్చినాయి. అందుచేత, ఈ క్రింది కొన్ని రక్షణ మరియు భద్రత చర్యలకు లోబడి, వెసులుబాటును కలిగించేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 యొక్క 23వ పరిచ్ఛేదమును సవరించుటకు ప్రతిపాదించబడింది.

రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి తగినంత రక్షణ, భద్రత చర్యలు మరియు ఇతర రక్షణలు సమకూర్చబడిన ఏదేని సంస్థలో రాత్రి 8.30 గంటలు మరియు ఉదయం 6 గంటల మధ్య

పనిచేయుటకు మహిళా ఉద్యోగులను అనుమతించవచ్చును లేదా కోరవచ్చును. రక్షణ, భద్రత చర్యలలో, వసతి, విశ్రాంతి గదులు, భోజన గదులు, నైట్ క్రెచెస్, మహిళలకు మరుగుదొడ్లు మరియు వారి యొక్క హోదాకు, గౌరవమునకు తగినంత రక్షణ, లైంగిక వేధింపుల నుండి రక్షణ, కనీసం ఐదు (5) మంది మహిళా ఉద్యోగులకు కలిపి జతగా ఉపాధి కల్పన, ఫ్యాక్టరీ ఆవరణ మరియు వారు నివసించే వసతికి మధ్య రవాణా సదుపాయములు చేరి ఉండును:

అంతేకాక, ఆమె ప్రసవమునకు మరియు అటు తరువాత పదహారు (16) వారముల కాలావధిలో సదరు మహిళా ఉద్యోగికి పైన పేర్కొనబడిన **వెనులు**బాటు అనుమతించబడదు. ఇందులో, ప్రసవ సమయానికి ముందు కనీసము ఎనిమిది (8) వారముల కాలావధి చేరి ఉంటుంది మరియు మహిళా ఉద్యోగి లేదా ఆమె బిడ్డ ఆరోగ్యపరంగా అవసరమని వైద్య ధృవపత్రములో నిర్దిష్టపరచబడిన ఏదేని అదనపు కాలావధి ఉన్నచో అదియు చేరియుండును.

ఈ బిల్లు, పైన పేర్కొనబడిన లక్ష్యాలను సాధించుటకు ఉద్దేశించబడినది.

**పితాని సత్యనారాయణ,**
కార్మిక ఉపాధి శిక్షణ మరియు
కర్మాగారముల శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పితాని సత్యనారాయణ,
కార్మిక ఉపాధి శిక్షణ మరియు
కర్మాగారముల శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.